విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 08
మంగళవారం /జూన్ 13 / 2023
https://vijayamdaily.com





# మహిళల సాధికారితకు పెద్దపీట

- సమాజంలో ఉజ్వలమైన పాత్ర
- మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం అలుపెరగని పోరు
- మహిళాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు
- నేటి మహిళా సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
- పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభులు నామ నాగేశ్వరరావు పిలుపు

వివరాలు 02లో..

**ఖమ్మం, జూన్ 12(విజయం న్యూస్):** మహిళా సంక్షేమానికి, సాధికారతకు తెలంగాణా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడలా ఘనంగా నిర్వహించనున్న మహిళా సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సోమవారం ఓ ప్రకటనలో ఎంపీ నామ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.భారతీయ సంస్కృతి లో మహిళలకు ఎంతో గొప్ప స్థాన ముందున్నారు.ఒక తల్లిగా, చెల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా , ఒక స్నేహితురాలిగా సమాజంలో ఎంతో ఉజ్వల మైన గొప్ప పాత్ర పోషిస్తు న్నారని అన్నారు. వారు తమ జీవితాన్ని కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారని కొనియాడారు. అలాంటి మహిళలందరికి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు నామ పేర్కొన్నారు.

# శారీరక దృఢత్వం పెంపు కోసమే రన్నింగ్

- ప్రతి ఒక్కరు రన్నింగ్, వాకింగ్ అలవాటు చేసుకోవాలి
- 2కే రన్ ప్రారంభ సభలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఎమ్మెల్సీ తాతామధు సూదన్



**ఖమ్మం, జూన్ 12 (విజయం న్యూస్):** రన్నింగ్‌తో యువతలో శారీరక దృఢత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రన్‌ను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజలతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రన్ సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యా&క్ బండ్ వరకు కొనసాగింది. రన్ అనంతరం కలెక్టర్, పోలీస్ కమీషనర్లు అధికారులతో ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని రన్నింగ్ దానికి ఎంతో ఉపయోగపడుతుం దని అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రన్ పూర్తి చేసిన యువతకు మెడల్ ప్రదానం చేశారు. తెలంగాణ రన్‌లో పెద్దఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ట్రెయిని ఐపీఎస్ అవినాష్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాడిందే

# జలాల కోసం..!

- నీళ్లు ఇవ్వకుండా గాడిదలు కాస్తున్నారా..?
- నీళ్లు ఇవ్వకుంటే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానన్న సుఖేందర్
- నాగార్జునసాగర్ కట్టింది, కాలువలు తవ్వింది కాంగ్రెస్
- నాగార్జునసాగర్ కూడా కేసీఆర్ కట్టాడన్న భ్రమల్లో జిల్లా మంత్రి ఉన్నాడా



వివరాలు 02లో..

**(ఖమ్మం ప్రతినిధి, నాగార్జున సాగర్-విజయం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిందే మన నీళ్లు మనకు రావాలని, కానీ తెలంగాణ వచ్చి 10ఏళ్లు గడుస్తున్న మననీళ్లు మనకు తీసుకొచ్చారా..? కాళ్లేశ్వరం అంటూ కథలు చెబుతూ కాసులు దండుకోవడం తప్ప ప్రజలకు ఒరిగిందేమి ఉందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా సాగునీరు ఇవ్వకుండా 9 సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డిలు రెండు చేతులు జోడించి ప్రజలకు దండం పెట్టి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగుతుండగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం పోరాడిందే..జలాల కోసం, అధికారంలోకి వచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు కావస్తున్న ఎస్ఎల్ బిసి టన్నెల్ ప్రాజెక్ట్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పెండింగ్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని ఈ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిని, శాసనమండలి చైర్మన్ ను ప్రశ్నిస్తే ఒకరు నా పంచె, గోసి గురించి, మరొకరు ముక్కు నేలకు రాయాలంటూ విమర్శలు చేసిన మీరు నీళ్లు ఇవ్వకుండా గాడిదలు కాస్తున్నారా? అని విమ్మర్శించారు.

## తెలంగాణ కోసం పోరాడిందే

# జలాల కోసం..!

**మొదటి పేజీ తరువాయి..**

జలయజ్ఞంలో మొదలుపెట్టిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పది సంవత్సరాలు కావస్తున్న ఎందుకు పూర్తి చేయలేదు? ఈ ప్రాజెక్టు పూర్తి కాకుండా అడ్డుకున్నది ఎవరు? నల్లగొండ జిల్లా ప్రజలకు నీళ్లు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పండి. దీనిపై చర్చించేందుకు నేను సిద్ధమని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో జిల్లా ప్రజలకు నీళ్లు ఇవ్వకుంటే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని సుఖేందర్ రెడ్డి అన్నట్టు ఇటీవల పేపర్లో చూశానని అన్నారు. పది సంవత్సరాలుగా డిండి, ఎస్ఎల్బిసి, నక్కలగండి ప్రాజెక్టులు పూర్తి చేయనందుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే సుఖేందర్ రెడ్డి ఇప్పుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ ఎల్ బి సి పూర్తి చేయడానికి కేసీఆర్ నుంచి నిధులు తీసుకురావాల్సిన మంత్రి నాగార్జున సాగర్ కాలువల్లో నీళ్లు ఇచ్చామని గొప్పుగా చెప్పుకోవడం సిగ్గుచేటు. మంత్రిగా పనిచేయమని ప్రజలు కోరితే లష్కర్లు పని చేస్తానంటే ఎట్లా? లష్కర్లు చేసే పని చేయడానికా జిల్లా మంత్రి ఉంది. జిల్లాలో ఏ చిన్న పిల్లాడిని అడిగిన నాగార్జునసాగర్ కట్టింది, కాలువలు తవ్వింది కాంగ్రెస్ అని చెప్తారు. నాగార్జునసాగర్ కూడా కేసీఆర్ కట్టాడన్న భ్రమల్లో జిల్లా మంత్రి ఉన్నాడా ఏంటి అని ఎద్దేవా! చేశారు. ఎందరో మహానుభావులు ప్రాతినిధ్యం వహించిన నల్గొండ జిల్లాలో మంత్రిగా జగదీష్ రెడ్డి ఉండడం దురదృష్టకరం. నాగార్జునసాగర్ నిర్మాణం చేసినందుకా? పార్లమెంట్లో మెజార్టీ లేకున్నా తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకా? ఢిల్లీ వరకు ముక్కు రాయాలిని డిమాండ్ చేశారు. భూస్వామ్య గడీల మనస్తత్వం ఉన్నవారే ముక్కు నేలకు రాయమంటారు. జగదీష్ రెడ్డి మీరు ప్రజాస్వామ్య దేశంలో ఉన్నారా? కెసిఆర్కు భజన చేస్తూ భూస్వామ్య, ఫ్యూడలిజం సమాజంలో ఉన్నారా? అని ప్రశ్నంచారు. రావి నారాయణరెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి, చకిలం శ్రీనివాసరావు, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, వెంకటరెడ్డిలు సుదీర్ఘంగా ప్రజా జీవితంలో వుండి అవినీతి రహిత పాలన చేసి జిల్లా పౌరుషాన్ని నిలబెట్టి ప్రజల అవసరాల కోసం పనిచేశారే తప్పా, నీలాగా ఇసుక దందా, భూదందా చేయలేదని గుర్తు చేశారు. ప్రజల భవిష్యత్తు కోసం పునాదులు వేసి ప్రజా జీవితం నిరాడంబరంగా గడిపిన చకిలం శ్రీనివాసరావు, ఉప్పునూతల, పురుషోత్తం రెడ్డి పాల్వాయి గోవర్ధన్ రెడ్డిలు లాంటి ప్రజాప్రతినిధులు ఉన్న ఈ జిల్లాలో



మీలాంటి వాళ్ళు ఉండడం దురదృష్టకరమన్నారు. పొద్దు తిరుగుడు పువ్వులా ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరే సుఖేందర్ రెడ్డి గారు మీ గత ఆస్తులకు ఇప్పుడు పొంతన ఉందా? యద్దేవా చేశారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల జీవితాలు మారలేదు. కానీ గడీల లాంటి ప్యాలెస్ ఫామ్ హౌస్ లు మీకు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఏ మాన్యువల్ లేని విధంగా ఎమ్మెల్యేలకు కూడా పైలెట్ వాహనాలు, వరల్డ్ బెస్ట్ టెక్నాలజీ టన్నెల్ బోర్ మిషన్ సరిగలేదా? నిధులు ఇవ్వనందుకు %హాదీజ% ప్రాజెక్టు పనులు ఆగాయాఅని అన్నారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఏ టన్నెల్ బోరు మిషను ఉందని ఇన్ని రోజులు పూర్తి చేయలేదు. ఆడలేక మద్దెల బాగోలేదన్నట్టుగా బిఆర్ఎస్ పాలకుల మాటలు ఉన్నాయని, జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కేసీఆర్ దగ్గరకు పోయి నిధులు అడగటానికి ధైర్యం లేనటువంటి గుత్తా, జగదీష్ రెడ్డిలు రెండు చేతులు జోడించి జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 80 శాతం పూర్తయిన ఎస్ఎల్ బీసీ ని ఇంకా 10 శాతం పూర్తి చేసి ఉంటే లక్షల ఎకరాల్లో నీళ్లు పారేవన్నారు. కృష్ణా, గోదావరి నదులపై జల యజ్ఞం లో భాగంగా మొదలుపెట్టి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు 42 వేల కోట్ల రూపాయలతో పూర్తి చేసి ఉంటే 22 లక్షల ఎకరాలకు నీరు అందేదని గుర్తు చేశారు. ప్రాణహిత చేవెళ్ల, ఇందిరా సాగర్, రాజీవ్ గాంధీ, కాంతాలపల్లి ప్రాజెక్టులను రీడిజైన్ చేసి 18 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఖర్చు చేసి, ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ఒక ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు ఎత్తేటువంటి అర్హత జిల్లా మంత్రికి లేదన్నారు. యాదాద్రి పవర్ ప్లాంటు త్వరితగరితన పూర్తి చేయకుండా జిల్లా మంత్రి ఏమైనా గాడిదలు కాస్తుందా? బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్ని పవర్ ప్రాజెక్టులు కట్టింది? ఏ పవర్ ప్రాజెక్టుల నుంచి కరెంటు ఇస్తున్నారు? ఏ పవర్ ప్రాజెక్టు కట్టి విద్యుత్ ఇస్తున్నారో మంత్రి జగదీష్ రెడ్డి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన పవర్ ప్రాజెక్టులు బిఆర్ఎస్ అధికారులకు వచ్చేనాటికి పూర్తి అయ్యి ప్రొడక్షన్ రావడంతో ఆ కరెంటు ఇస్తున్నారు. ఇందులో మీ గొప్ప ఏంటి? అని అన్నారు. కర్ణాటకలో బిఆర్ఎస్ పార్టీ పోటీ చేయడానికి భయపడిందన్నారు.

# మహిళల సాధికారతకు పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి..**

మహిళా సాధికారత కోసం తెలంగాణా ప్రభుత్వం చారిత్రాత్మమైన మహిళా రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదింప జేసేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తోందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద భారీ ఎత్తున నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని నామ గుర్తు చేశారు. ఈ పోరాట లో కవిత కు అనేక రాష్ట్రాల మహిళలు అండగా నిలిచారని అన్నారు. కవిత నిరాహార దీక్ష దేశ చరిత్ర లో నిలిచిపోతుంద న్నారు.అనేక రాష్ట్రాలకు చెందిన మహిళా సంఘాలు కవిత పోరాటానికి అండగా నిలిచా యని పేర్కొన్నారు. మోదీ హామీ ఇచ్చి ఇన్నేళ్ల యినా పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి నోచుకోలే దన్నారు. దేశ సర్వోన్నత ముఖాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం అవసరమన్నారు. పాలనలో మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తుందన్నారు మహిళలను అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పైకి తీసుకొ చ్చేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.వాటిని వినియోగించుకుంటూ మహిళలు అద్భుత ప్రగతిని సాధిస్తున్నారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ రం గాల్లో పెద్ద ఎత్తున జీవనోపాధి కల్పించడం జరుగు తుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సం ఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయడంతో పాటు ఆసరా పింఛన్లు, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ, మహిళా భద్రతకు షీ టీమ్స్, గర్భిణీ లకు కేసీఆర్ కిట్స్, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల మహిళలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాలు వరంగా మారాయన్నారు. మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మహిళల పేరిట భూపంపిణీ పట్టాలు అందజేస్తుందని ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మహిళల్ని సామాజిక, ఆర్థిక, సాంస్కృతికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి రంగంలో మహిళలు సామాజిక, ఆర్థిక, సమాన అవకాశాలు సాధించేందుకు ప్రతి ఒక్కరం అండగా ఉండి, ప్రోత్సహాన్ని అందజేద్దామని నామ అన్నారు.

# సంబరాలను పక్కనపెట్టి ప్రజా ఆకాంక్షల సంగతిని తేల్చాలి

**సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్**
**ఖమ్మం కలెక్టరేట్ వద్ద ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్ పోరాటం**
**ఎర్రటి ఎండలో ఎర్రజెండాలతో కదిలి వచ్చిన ప్రజాపంథా శ్రేణులు**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)




ఏ ప్రజాస్వామ్య ఆకాంక్షలతో నిలువెత్తు ఉద్యమం నిర్మించి వందలాదిమంది బలిదానాలు చేశారో త్యాగాల పునాదుల మీద వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజల ఆశలు,ఆకాంక్షలు పది సంవత్సరాల లో నెరవేర్చ కుండానే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరపటం తెలంగాణ ప్రజలను అవమానపరచడమేనని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్ లికార్యక్రమాన్ని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా. ఈ సందర్భంగా పోటు రంగారావు ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ, కోటి ఆశలతో విద్యార్థులు యువకులు, ఉద్యోగులు,సకలజనులు తెలంగాణ కోసం ఉద్యమించారని,తమ ఉద్యోగాలు తమకే వస్తాయని, ఇంటికో ఉద్యోగం వస్తుందనుకుని ఆశపడితే, యువత జీవితాల మీద నిప్పులు పోసిన కేసిఆర్‌కు తగిన శాస్తి భవిష్యత్తులో జరిగి తీరుతుందని ఆయన అన్నారు. విద్యారంగం కార్పొరేట్ పడగ నీడ నుంచి బయట పడుతుందనుకుంటే బందీ చేసి, పేద మధ్య తరగతి విద్యార్థులకు అన్యాయం తలపెట్టినారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగం అనే పదమే ఉండదన్న నినాదంపై ఎంతో ఆశలు పెంచుకున్న నిరుద్యో గులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆత్మ హత్యల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణాలన్నీ రద్దవుతాయని రేషన్ కార్డులు ఇండ్లు పెన్షన్లు అందరికీ వస్తాయని ఆశపడిన పేదలకు నిరాశను మిగిల్చినాడని, నీళ్లు నిధులు, నియామకాల లాంటి తమ అవసరాలు తీరుతాయనుకుంటే మోసం చేయడమే పనిగా పెట్టుకున్న కెసిఆర్ ధనికుల పక్షాన నిలబడినాడని ఆయన విమర్శించారు. హక్కుల కోసం ప్రశ్నించిన బుద్ధి జీవులను, అన్ని వర్గాల ప్రజలను అణిచివేయటమే పనిగా పెట్టుకొని ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన కేంద్రీకృతంగా, ఏకపక్షంగా సాగుతున్నదని, అవినీతి పెరిగిందని,బయట శక్తుల ప్రాబల్య మే కొనసాగుతున్నదని, ప్రజాసామిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, ఖమ్మం జిల్లాలో 10 మండలాలలో 94 గ్రామపంచాయతీలకు చెందిన 136 ఆవాస ప్రాంతాలలో 18 295 మంది 42,409 ఎకరాల పోడు భూములకు దరఖాస్తులు చేసుకున్నారని, 3315 దరఖాస్తులకు 4359 ఎకరాలకు మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పటం అన్యాయమని అన్నారు. కొణిజర్ల మండలం ఎల్లన్న నగర్ గ్రామంలోఇంతవరకు పోడు సర్వే చేయలేదని,సర్వే చేసిన వారికి కూడా చాలా అవకతవకలు జరిగాయని, గిజనేతరులకు ఏ హక్కులు ఇవ్వటం లేదని,గిరిజనులకు అరకొరగా ఇస్తున్నారని,ఇచ్చిన పేర్లలో కూడా చాలా అవత అవకలున్నాయని గిరిజనేతరులకు పోడు భూములకు సాగుహక్కులు కల్పించాలని,సర్వే చేసిన గిరిజనులకు హక్కులు కల్పించి,రైతుబంధు,రుణాలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ధరణి వెబ్సైట్ అవకతవకలను వెంటనే సరి చేయాలని, ఉపా చట్టం రద్దు చేయాలని, ప్రాజెక్టులకు పంట కాలవలు తీయాలని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులందరికీ 10,000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలనిఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, సివై పుల్లయ్య గండమాల రామయ్య, ఆవుల అశోక్, కంకణాల అర్జున్ రావు, మలీదు నాగేశ్వరరావు, ఏ వెంకటరెడ్డి, కమ్మ కోమటి నాగేశ్వరరావు సిహెచ్ శిరోమణి,టి ఝాన్సీ, ఆవుల మంగతాయి,కొయ్యల శ్రీనివాస్, ఎన్ ఆజాద్ ఎస్ కె లాల్మియా గంటా శ్రీనివాసరావు, బందెల వెంకయ్య, బీరెల్లి లాజర్,రెంటాల యాదగిరి, ఎడ్లపల్లి నవీను,పులిగుజ్జు వెంకటస్వామి ,కంకణాల శ్రీనివాస్, కే లోతు లక్ష్మణ్, ధరావత్ చందు, పి రామదాస్, ఎస్కే సత్తార్, ఎస్కే షాన్, యశోద, సువార్త, వల్లి కొమరయ్య, ప్రసాద్,లక్ష్మీనారాయణ, చిలకల నరసింహారావు, చిర్రా బిక్షం,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పెరుగుదలపైనే బడుల భవిష్యత్

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

(కూసుమంచి-విజయం న్యూస్)



విద్యార్థుల పెరుగుదలపైనే బడుల భవిష్యత్ ఉంటుందని.. బడులు బాగుంటేనే ఉపాధ్యాయులకు భవిష్యత్తు ఉంటుందనీ అందుకే ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కూసుమంచి ఉన్నత 'పాఠశాలలో ప్రభుత్వ బడుల పరిరక్షణ' పేరుతో చేపడుతున్న రచ్చబండ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముఖాముఖీ నిర్వహించారు. కూసుమంచి ఉన్నత పాఠశాలలో అత్యధిక మంది విద్యార్థులు ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కృషి, ఆంగ్ల మాధ్యమ తరగతుల పటిష్ట నిర్వహణ,మౌలిక వసతులు, స్థానికుల సహకారం, ప్రజాప్రతినిధులు ప్రోత్సాహం వలన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని నిర్ధారించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులతో పాటు రవాణా ఖర్చులు, పుస్తకాలు కూడా తల్లిదండ్రులకు భారంగా మారుతున్నాయన్నారు. మన ఊరు మన బడి పథకం అమలు విద్యారంగ శ్రేయోభిలాషుల ఒత్తిడి మేరకేనని, అయితే మొదటి దశ అమలు సంతృప్తికరంగా లేదన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యలు ,ప్రమోషన్లు, బదిలీల విషయంలో నెలకొన్న ప్రతిష్టంబన గురించి వివరించారు. పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంఎల్సీగా విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం ప్రతినిధ్యాలు, పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థినికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం

**విశిష్ట సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత మంద సంజీవరావు దంపతులకు ఘన సన్మానం**

(రఘునాథపాలెం-విజయం న్యూస్):

రఘునాధపాలెం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంచుకొండ క్రీస్తు కృప మందిరంలో దైవజనుల సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వాక్యం తిమోతి గాస్పెలిటీ మినిస్ట్రీ వ్యవస్థాపకులు ఎం.తిమోతి దైవజనుల ఉద్దేశించి మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీస్తు కృప ప్రార్థన మందిర కృప యోజన సంఘం వ్యవస్థాపకులు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ మరియు విశిష్ట సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత మంద సంజీవరావు కృప యువజన సంఘం ఆధ్వర్యంలో పాస్టర్ త్యాగరాజు కుమారునికి పేద విద్యార్థినికి 5000 రూపాయల చెక్కు రూపంలో సోమవారం అందజేయడం జరిగినది . అనంతరం వచ్చిన సభ్యులు విశిష్ట సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత మంద సంజీవరావు దంపతులను ఘన శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృప యువజన సంఘం ట్రెజరర్ మంద నాగమణి, పసలపూడి రమేష్, మారపాక పృధ్వి మరియు క్రిస్ కృపా ప్రార్థన మందిరం సంఘ సభ్యులు ఇ.పిచ్చయ్య, ఎం. ప్రభాకర్, రఘునాథపాలెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వెంగళ ఇమ్మానుయేలు, సెక్రెటరీ లాజర్, ట్రెజరర్ సామ్యూల్ పాల్గొన్నారు.



## షేక్.కరీంని పరామర్శించిన గోపాల్ రెడ్డి, చరణ్ రెడ్డి

(ఖమ్మం-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమాలాయపాలెం మండల పరిధిలోని జింకలగూడెం గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్. కరీంని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, రాంరెడ్డి చరణ్ రెడ్డి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్.గోరేమియా, మాజీ సర్పంచ్ వీరన్న, షేక్.నజీర్.సురేష్ నాయక్, షేక్.సైదా.సయ్యద్ మదర్, వెంకటనారాయణ, వినోద్ నాయక్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడ్ని సన్మానించిన హరినాథ్

(కూసుమంచి-విజయం న్యూస్)



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సంజీవరెడ్డి భవన్ లో తెలంగాణ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ని ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి బానోతు హరినాథ్ నాయక్ ఘనంగా సన్మానించారు. రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో భాగంగా ఖమ్మం జిల్లాకు వచ్చిన బల్మూర్ వెంకట్ ను సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదయ్, ఉపాధ్యక్షుడు మోహన్, కార్యదర్శి హరినాథ్ కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వెంకట్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, వేణు, జహీర్,యువజన కాంగ్రెస్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## కొత్త మేడేపల్లి గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

**ఏన్కూరు. జూన్12 (విజయం న్యూస్)**

కొత్త మేడేపల్లి గొత్తికొయ గిరిజనుల లకు వెంటనే కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాచారం, మేడేపల్లి, కొత్త మేడేపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు ఎటువంటి సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ విద్యుత్ సౌకర్యం లేక చీకట్లోనే మగ్గుతున్నారని అన్నారు. ఇక్కడ వైద్యాధికారిని నియమించాలని కోరారు. ఎన్నో ఏళ్ల నుండి సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,రైతుబంధు రైతు బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు ఈ ఆధునిక యుగంలో కూడా ఇక్కడ ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడపటం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు గిరిజన సంఘం నాయకులు బండ్ల చిన్న జోగయ్య గంగరాజు రమేష్ అయిత తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన చట్టాలకు తూట్లు

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

**ఏన్కూరు. జూన్ 12 (విజయంన్యూస్)**

ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన ఏన్కూరులో గిరిజనేతరులు కొంతమంది ఏజెన్సీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని జన్నారం గ్రామానికి చెందిన గిరిజన నాయకుడు ధరావత్ నరేష్ జాదవ్ సోమవారం గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసి, ప్లాట్లను విక్రయిస్తున్నారని నిలదీసినందుకు తనపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపాడు. తనపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి, నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బెస్తగూడెంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**ములుగు/నూగురు వెంకటాపురం) జూన్ 12(విజయం న్యూస్):**

చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బెస్తగూడెం గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తహీనత పిల్లల కొరకు ఆ గ్రామ యువత సహకారంతో 21 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చిడెం సాయి ప్రకాష్ తెలిపారు.సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ సంస్థ భద్రాచలం ఇంచార్జ్ రవికుమార్ కు అందజేశారు. జూన్ 14 ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించినట్లు, కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామస్తులకు సాయి ప్రకాష్ ధన్యవాదాలు తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్,ఎదిర పి హెచ్ సి వైద్యాధికారి భవ్యశ్రీ, చిడెం ముత్తయ్య,బట్ట జగదీష్, బట్టి విజయ్, వెన్నెల నవీన్, గుండుమల్ల మధు, మహదేవ్, తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తు దారుల వినతులను వీలైనంత త్వరగా పరిష్కరించండి

### అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

దరఖాస్తు దారుల వినతులను వీల్కెనంత త్వరగా పరిష్కార మార్గం చూపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాపురం గ్రామం చింతకాని మండలంకు చెందిన రావుట్ల వెంకటాచారి తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయితీలో నిర్మించిన సిసి రోడ్లు నాణ్యత లేకుండా నిర్మించడం జరిగిందని అట్టి పనులపై విచారణ జరిపించగలరని గ్రామ ఉప సర్పంచ్ బానోతు బాబు సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌కు సూచించారు.



తిరుమలాయపాలెం మండలం తాళ్ళచెర్వు గ్రామంకు చెందిన దొంతరబోయిన అచ్చయ్య తనకు తాళ్ళచెర్వు గ్రామంలో సర్వేనెం.39/అ1/1, 39/ఆ3/1లో ఎకరం 2.20 గుంటల భూమి కలదని తన భూమిని తన కుమారుడు సాగు చేయనివ్వకుండా, కౌలుకు ఇచ్చుకోకుండా తన కుమారుడు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, తన సమస్యను పరిష్కరించి న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. నేలకొండపల్లి మండలంకు చెందిన పి.రమేష్ మండలంలో నిబంధలకు విరుద్ధంగా వైన్స్ షాపు నడిపిస్తు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకో గలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు.

చింతకాని మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన రావుట్ల సురేష్ తనకు రేషన్ కార్డు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి సూచించారు. కూసుమంచి మండలం జుజ్జులరావుపేటకు చెందిన అట్టూరి శ్కెలజ తాను మిస్సింగ్ సర్వేనెంబరు చేర్చుకొనుటకు దరఖాస్తు సమర్పించడం జరిగినదని సర్వేనెం.31అ నందు 0.14 గుంటల భూమిని చేర్చగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఓ.ఎస్.డి ధరణి విభాగంకు సూచించారు. కామేపల్లి మండలం రెవెన్యూ ముచ్చర్ల గ్రామం సాతానిగూడెం గ్రామ పరిధిలో సర్వేనెం.173లో 1.ఎ-35 గుంటల భూమి తన స్వాధీనంలో కలదని అట్టి భూమికి పట్టాదారు పాసు పుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహాశీల్దారును ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగలి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ప్రజా వినతుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంధకారంలో ఆదివాసీల జీవనం

### ఏఎస్పి జిల్లా కన్వీనర్ సతీష్

**ములుగు/నూగురు వెంకటాపురం/ జూన్ 12(విజయం న్యూస్):**

ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలతో ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు. వెంకటాపురం మండలంలోని ముత్తారం గ్రామాన్ని ఏ ఎస్ పి బృందం సోమవారం సందర్శించారు. గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ.. మన్యం ప్రాంతంలో ఆదివాసి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని ధ్వజమెత్తారు. వేసవికాలంలో మంచినీటి సమస్యను పరిష్కరించక పోవడం పాలకుల అసమర్ధతే కారణ మన్నారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొర పెట్టినప్పటికీ ఫలితం శూన్యంగానే ఉంటుందని ఆరోపించారు. ఆధునిక యుగంలో వాగులలోని చలమల నీటిని త్రాగుతుంటే, దశాబ్ద ఉత్సవాలు జరపడం సిగ్గుచేటన్నారు. ఆదివాసులు సాగు చేస్తున్న అటవీ భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఇకనైనా ఆదివాసీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఏ ఎస్ పి మండల నాయకులు తుర్స కృష్ణ బాబు, కంతి నేత్రానందు కుమార్, తాటి రాంబాబు, బాడిశ కన్నయ్య, బొగ్గుల లక్ష్మయ్య, మీడియం ముత్తయ్య, సంద కన్నయ్య, శ్రీను ,రమేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావుకి నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర

**(సత్తుపల్లి-విజయం న్యూస్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వర్ధంతి సందర్భంగా సత్తుపల్లిలోని జేవిఆర్ పార్క్ నందు జలగం వెంగళరావు విగ్రహానికి పూలమాలవేసి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య నివాళులు అర్పించారు. వీరితోపాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జడ్పిటిసిలు కూసంపూడి రామారావు, చెక్కిలాల మోహన్ రావు, వార్డు కౌన్సిలర్లు మట్టా ప్రసాదు, అద్దంకి అనిల్, షేక్ చాంద్ పాషా, దేవరపల్లి ప్రవీణ్, నాయకులు నరుకుల్ల శ్రీనివాసరావు, నాగళ్ళ ప్రసాదు, పెద్ద వెంకట్రావు, బొంతు మాధవరావు, బొంతు శ్రీను, బొంతు వేణు, నరుకుల్లా సత్యం, మరికంటి శీను, మిద్దె శీను, మదార్ తదితరులు ఉన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు, పరిశీలన చేసిన సుడా చైర్మన్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4 వ డివిజన్ నందు కొత్త ఓటర్లు నమోదు, ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ మరియు కొత్త ఓట్లు నమోదు ప్రక్రియను చేపట్టారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం కార్పొరేటర్లు అందరూ మీ మీ డివిజన్లలో ఇంటింటికి వెళ్లి కొత్త ఓట్లు నమోదు మరియు ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలని కోరారు..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి,డివిజన్ నాయకులు వలి, బిక్షం, బుజ్జి,రమేష్, అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మడతకు టచ్‌లో పొంగులేటి..!

- రెండు మూడు రోజుల్లో భేటీ అయ్యే అవకాశం
- తన వంటి రావాలంటూ సూచన
- కోరంతో గత సంబంధాన్ని కొనసాగించాలని పిలుపు





(ఇల్లెందు-విజయం న్యూస్)

మడత వెంకట్ గౌడ్ కు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టచ్ లోకి వెళ్లారు. ఇటీవల ఆయనకు ఒక సందేశం పంపినట్లు ప్రచారం జరుగుతుంది. కోరం కనకయ్య వెంట నడవాల్సిన అవసరం ఉందని సూచించినట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో ఉన్న సంబంధాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో విజయం ప్రత్యేక కథనం.

మడత వెంకట్ గౌడ్ బీసీ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు. ఇల్లందు మండలం పట్టణంలో ప్రజాబలం కలిగిన వ్యక్తి. అంతేకాదు ఇల్లందు మునిసిపల్ వైస్ చైర్మన్గా తనదైన ముద్ర సంపాదించారు. ఆయన సతీమణి మడత రమవెంకట్ గౌడ్ మున్సిపల్ చైర్మన్గా సుపరిపాలన అందించారు. అవసరం వచ్చిందంటే ఆదుకునే తత్వం ఆ దంపతులిది. మూడు దశాబ్దల కాలం నుండి వెంకట గౌడ్ క్రియసీలక పాత్ర పోషిస్తున్నారు. దిగవంత నాయకుడు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మంత్రి రాంరెడ్డి,దామోదర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మడత ఇద్దరు అన్నదమ్ములుగా చిరుకాల స్నేహాన్ని కొనసాగించారు. అనివార్య కారణాలవల్ల నా రాజకీయ కారణాల వల్ల నాటి టిఆర్ఎస్ లో చేరాల్సి వచ్చింది వచ్చింది. అభివృద్ధి నినాదం కోరం కనకయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపుమేరకు గులాబీ కండువా కప్పుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ చెక్కుచెదరని ప్రజాదరణ ఎదుటి వ్యక్తులకు సహాయం చేస్తూ ప్రజల్లో ఒకడిగా ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికీ ఆయనకు చెక్కుచెదరని ప్రజాదరణ ఉంది. గత మున్సిపల్ ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ వేటు వేసింది నాలుగు సంవత్సరాలు స్తబ్దతగా ఉన్నాడు.ఇటీవల రాజకీయ రీఎంట్రీ ఇచ్చాడు. పలు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నాడు. ఇటీవల మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మడతకు టచ్ లో వచ్చినట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. అదేవిధంగా కోరం కనకయ్య తన వెంటే ఉండాలంటూ సూచించినట్లు తెలుస్తుంది.

### - సింగిల్‌గా ఎదుర్కొన్నాడు

గత మున్సిపల్ ఎన్నికల్లో మడత వెంకట్ గౌడ్ అధికార పార్టీని సింగిల్ గా ఎదుర్కొన్నాడు.ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన జంక లేదు. పోలీసులు భయభ్రాంతులకు గురి చేసిన తగ్గేదే లేదన్నారు. మంది మార్బలం తో ఖమ్మం కార్పొరేటర్లు,జిల్లా నాయకత్వం అంత ఇల్లను మున్సిపాలిటీపై అయినప్పటికీ తన ఓటు బ్యాంకు ను కాపాడుకున్నాడు. చెక్కు చదరని ఓటు బ్యాంకు ఆయన సొంతం. ఇంకా చెప్పాలంటే గత మున్సిపల్ ఎన్నికలు తర్వాత వెంకట్ గౌడ్ పై విపరీతమైన సింపతి పెరిగింది.ఒక్కనివేసి రాజకీయ అరాచకం చేశారని పట్టణ ప్రజలంతా ఆవేదన చెందారు. రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలు కాచుకొని - కూర్చున్నారు. ప్రస్తుతం గౌడ్ దంపతులు రాజకీయ రీఎంట్రీయడంతో సమీకరణలు మారాయి.

### - మడతకు టచ్‌లో మాజీ ఎంపీ

మడత వెంకట్ గౌడ్ కు మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి టచ్‌లో ఉన్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘంగా కోరంతో అనుబంధాన్ని కొనసాగించాలని సూచించారు. రాజకీయ సమీకరణాలు ఎప్పుడు ఏ విధంగా మారుతాయో తెలియదు. గనుక మా వెంటే నిల్వ నిలవాలని కోరినట్టు తెలుస్తుంది.అనుకున్నది సాధిస్తే నామినేటెడ్ పదవి పక్కా అని మాటిచ్చినట్టు ప్రచారం. రెండు మూడు రోజుల్లో కోరం శ్రీనివాస్ రెడ్డి అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.ప్రజాభిప్రాయం మేరకు కోరం వెంట నడవాలని ఆయన అనుచరులు సూచించినట్టు . ఏది ఏమైనప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో బలమైన బిసి నాయకుడిగా మడత వెంకట గౌడ తనదైన రానున్న ముద్ర సంపాదించారు. రానున్న రోజుల్లో రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయో వేచి చూడాలి.

# కుసుమ జగదీశ్‌కు నివాళులర్పించిన మంత్రులు కేటీఆర్, పువ్వాడ



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్ భౌతిక కాయానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్,పువ్వాడ అజయ్ నివాళు లర్పించారు. ములుగు జిల్లా మల్లంపల్లిలోలోని ఆయన నివాసానికి చేరుకున్న మంత్రి కేటీఆర్.. జగదీశ్ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. మంత్రి కేటీఆర్‌తోపాటు మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీలు సంతోష్ కుమార్, రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే బాల్కా సుమన్.. జగదీశ్‌కు నివాళు లర్పించారు.కుసుమ జగదీశ్వర్ (47) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. హనుమకొండ స్నేహనగర్‌లో ఉంటున్న ఆయన ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఇంట్లో స్నానం చేసి బయటకు వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. గన్‌మెన్ల సాయంతో భార్య రమాదేవి వెంటనే ఆయనను హనుమకొండలోని లైఫ్‌లైన్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు హైదరాబాద్‌కు తరలించాలని సూచించగా సమయం లేకపోవడంతో అక్కడే అజార దవాఖానకు తీసుకెళ్లారు. అయితే అక్కడ చికిత్స అందిస్తుండగానే కన్నుమూశారు. 14 ఏండ్లపాటు హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోనే ఉంటూ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో జగదీశ్ కీలక పాత్ర పోషించారు. గత ఎన్నికల సమయంలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ములుగు జిల్లా ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆయనకు జిల్లా పరిషత్ చైర్మన్ అవకాశం కల్పించారు. ఏప్రిల్ 1న జగదీశ్వర్ తొలిసారి గుండెపోటుకు గురికాగా భార్య రమాదేవి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. ఆ తర్వాత హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స తీసుకున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న నిర్వహించిన సంక్షేమ సంబురాల్లోనూ పాల్గొన్నారు.



# బిజెపి మూర్చ కార్యదర్శిగా సాయిరాం

(ఇల్లందు-విజయ న్యూస్)

భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఇల్లందు ఇందిరా ఇందిరా నగర్ కు చెందిన వల్లపు సాయిరాం నియమితులయ్యారు..ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెపి కీలక పదవి కట్టబెట్టిందని ఆ పదవికి న్యాయం చేస్తానని తెలిపారు. బిజెపి ఓబీసీ డిస్టిక్ ప్రెసిడెంట్ తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను నెరవేరుస్తారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు బిజెపి పార్టీకి కట్టుబడి ఉంటారని తెలిపారు.

# ఎండీ హాఫీజుద్దీన్ కలిసిన రాంరెడ్డి సోదరులు

(కూసుమంచి-విజయం న్యూస్)



పాలేరు నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి పలు కార్యక్రమాలలో హాజరైయ్యారు. పాలేరు నియోజవర్గం కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు హఫీజ్ గారి తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు స్థానిక నాయకుల,యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు,లిలి ఈ కార్యక్రమంలో వారి వెంట కిష్టపురం సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, చల్లపల్లి రామారావు, సైదులు నాయక్, పిరియనాయక్, ఆతోటి వెంకన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకటనారాయణ,సురేష్ నాయక్, బెల్లంకొండ కిరణ్, పాలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ యాసిన్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈ నెల 14న ఏన్కూరులో విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఏన్కూరు. జూన్ 12 (విజయం న్యూస్)

ఈనెల 14న ఏన్కూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ కిషోర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదులను ఉదయం 10 గంటలనుండి 1గంట వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.ఈ సదస్సులో కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చడం, ఓల్టేజీలో హెచ్చుతగ్గులు, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, క్యాటగిరి మార్పు, విద్యుత్ పునరుద్ధరణ, నూతన సర్వీసుల, మంజూరు, సంబంధించి వినియోగదారులు తమ సమస్యలను రాతపూర్వకంగా అందజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ సత్యనారాయణ గౌడ్, పాల్గొననున్నారు.